## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




మెయిన్‌లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 29 ఏప్రిల్, 2025 | పేజీలు : 06


## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై
# డిపిఒకు వినతి



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో సోమ వారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్‌లోని పంచాయతీరాజ్ శాఖ (డిపిఓ)కు కార్మికుల డిమా ండ్‌తో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎఐటియుసి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎం డలో ఎండను దృష్టిలో ఉంచుకొని వేసవి సెలవులు ఒక పూట అంటే ఉదయం ఐదు గంటల నుంచి 11 గంటల వరకు పని దినాన్ని కల్పించాలని, మిగతా సమయాన్ని సెలవుగా ప్రకటించాలని కోరారు. అలాగే గ్రామ పంచా యతీల గ్రాంట్ ఇంకా విడుదలకాలేదని అలాగే వారి జీతాలు కూడా పెం డింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని, ఆరు నెలల జీతాలు పెండింగ్ లో ఉంటే ఒక్కొక్కరికి రెండు నెలలు మూడు నెలలు ఒక్క నెలలో వేయ డం జరిగిందని, మరి మిగతా వాళ్ళవి కూ డా వారి జీతాలు వారికి వేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి గ్రామ పంచాయతీ కార్మికులకు వెంటనే 510 జీవోను రద్దు చేయాలని, కార్మికులను రెగ్యులర్ చేసి ప్రభుత్వమే గ్రామపంచాయతీని ఉద్యోగులుగా గుర్తించాన్నారు. మల్టీపర్పస్ విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బందికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వ ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, హన్మకొండ ఏఐటీయూసీ వైపు నుండి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ వినతి అందజేసిన వారిలో జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజుగౌడ్,నకిర్తఓదెలు పాల్గొన్నారు.

## భూ సమస్యల తిప్పలు తప్పించేందుకే భూభారతి




వివరాలు మెయిన్‌లో...

వంగర బిడ్డ మాజీ ప్రధాని పివి ఎన్నో భూ సంస్కరణలు తెచ్చారు
భూభారతి చట్టం అవగాహన సదస్సులో మంత్రి పొన్నం

## ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



అదనపు కలెక్టర్ నగేష్

వివరాలు మెయిన్‌లో...

## విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు
# పునాదులు వేసుకోవాలి

**- అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని, అటవీ ,దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. విద్యార్థులు సంప్రదాయ మార్గాలను మాత్రమే ఆశ్రయించకుండా స్వీయ లక్ష్యాలతో ముందుకు సాగాలని అటవీ దేవాదాయ ,ధర్మదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం హత్నూర మండల కేంద్రంలోని అంబేద్కర్ రెసిడిన్షియల్ కళాశాలలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన భోజనశాలకు 60.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లకు ఎంపి రఘునందన్‌రావు ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొండా సురేఖ్ మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఉత్తమ పునాది వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ పబ్లిక్, పరీక్షలలో రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకులు సాధించిన 25 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శాలువాతో సత్కరించి మొమెంటు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ విద్యార్థులు సంప్రదాయ పద్దతిలో కాకుండా ఉజ్వలమైన భవిష్యతుకు పునాదులు వేసుకోవాలన్నారు. కళాశాల ప్రశాంత వాతావరణంలో ఉండాలన్నారు. నూతన ప్రభుత్వం లో డైట్ కాస్మెటిక్ చార్జీలు పెంచి నూతన మెనూను అమలు చేశామన్నారు. రోజు వారి మెనూ కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎండ వేడి, పెరిగి పోయిందని చెట్లు నరవద్దన్నారు. డిమాండ్ ఉన్న కోర్సులు ఎంచుకోవాలన్నారు. విద్యార్థులకు హాస్టల్ లో సమస్యలు ఉంటే చెప్పుకోవడానికి తరువాయి 4లో

## చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభ

**అన్ని వర్గాల్లో ఉత్సాహం నింపిన కేసీఆర్ ప్రసంగం**
**సభ సక్సెస్‌కు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**
**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని, రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ స్పీచ్ ప్రజల్లో, నాయకుల్లో ఉత్సాహం నింపిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రజతోత్సవ సభకు ఎన్ని అడ్డంకులు పెట్టిన భూపాలపల్లి నియోజకవర్గం లోని మండలాల నుంచి పెద్దఎత్తున నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆటో డ్రైవర్లు, వివిధ వర్గాలకు చెందిన వారు స్వచ్ఛందంగా తరలివచ్చి సక్సెస్ చేసినందుకు ఆయన వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. సోమవారం జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లా డుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరోగ్యారెంటీలు 420 హామీలను నెరవేర్చకుంటేనే ప్రజల్లో 16నెలల్లోనే వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. దీనికి నిదర్శనమే ఎల్కతుర్తిలో జరిగిన రజితోత్సవ సభ నిదర్శనమని అని తెలిపారు. అమలు కాని హామీలను ఇచ్చి ప్రగల్బాలు పలికి ప్రజలను మోసం చేసి గెలిచారని గెలిచిన తర్వాత ఏఒక్క హామీని నెరవేర్చలేదని వివరించారు. కెసిఆర్ చెప్పిన విధంగా రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాటను అర్థం చేసుకోవాలని ఆయన స్ఫూర్తితోనే ముందడుగు వేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయంతో పనిచేసి ఎన్నికల్లో అత్యధిక సీట్లు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సభకు తరలివచ్చిన ప్రజలకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, మీడియాకు మరొకసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణి సిద్ధు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ కౌన్సిలర్లు దార పూలమ్మ, బానోత్ రజిత జిమ్లాల్, నూనె రాజు, టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పిట్టల్లా రాలిపోతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు వివిధ కారణాలతో మృతి చెందుతున్నారు. ఆదివారం మండలంలోని దేవుని తండాలో, సోమవారం మేజర్ గ్రామపంచాయతీ నెక్కొండ వాటర్‌మెన్ కందిక యాకయ్య మృతి చెందాడు. ఇలా పంచాయతీ సిబ్బంది పిట్టల్లా రాలిపోవడంతో యూనియన్ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలిసి టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తన బృందంతో వెళ్లి కందిక యాకయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ టెలికం సభ్యుడు కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మాజీ ఉపసర్పంచి కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు ఇదునూరి దిలీప్, మోతే విక్కీ, కొంగర దినేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** ప్రజావాణిలో దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్‌ఓ విజయలక్ష్మి , ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, పిడి హౌసింగ్ గణపతిలు పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో శాఖల వారీగా మొత్తం 136 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ శాఖ సమస్యలపై 48, గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ 43 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబంధించిన 45 దరఖాస్తులు స్వీకరించి, దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు

# క్యాన్సర్, పాలియాటివ్ కేర్‌పై ఇంటింటి సర్వే

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు ఆదేశాలతో క్యాన్సర్, పాలియాటివ్ కేర్ నిర్వహిస్తున్న వరంగల్‌లోని సుందరయ్యనగర్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్‌లో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ఇంటింటి సర్వేను పరిశీలించారు. అనంతరము ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రావడానికి ప్రధానమైన కారణాలు శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు ఉండడం, రక్తంలో చక్కెర స్థాయి అధికంగా ఉండడం, ఉప్పు అధికంగా వాడే పదార్థాలు తీసుకోవడం, పండ్లు పాలను తగినంతగా తీసుకోకపోవడం, పొగాకు వాడడం, మద్యం సేవించడం, రేడియేషన్‌కు గురికావడం, పర్యావరణ కాలుష్యం కూడా దారితీస్తుందన్నారు. క్యాన్సర్ లక్షణాలు అజీర్ణం, గుండెల్లో మంట, రాత్రిళ్ళు ఎక్కువ చెమట పట్టడం, గొంతు, ముక్కు నుండి రక్తం కారడం, దగ్గు మానకుండా రావడం, ఊపిరి ఆడకపోవడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మింగడంలో ఇబ్బంది ఉండడం, మూత్రంలో రక్తం పడడం, నోటి లోపల తెలుపు, ఎరుపు బొబ్బలు రావడం, శరీరంలో కణితలు ఏర్పడడం, రొమ్ము



చనుమొనల్లో, చర్మంలో మార్పులు రావడం మొదలగునవి ఉంటాయన్నారు. క్యాన్సర్ సాధారణంగా నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తులు క్యాన్సర్ మొదలగునవి వస్తాయన్నారు. ప్రజలు పైలక్షణాలు ఏమైనా ఉంటే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సహకరించి ఉచితంగా పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఇంటి నుండి కదలలేని రోగులకు ఇంటి వద్దనే పాలియాటివ్ కేర్ ద్వారా చికిత్సలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఒ వైకుంఠం, ఆశా కార్యకర్తలు నిర్మలా, విజయ మొదలగువారు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**ప్రజాపక్షం/నెక్కొండ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం ప్రజా పాలనలో అర్హులందరి దరఖాస్తులు స్వీకరించింది. దీంతో ఎందరో దరఖాస్తు చేశారు. అయితే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల అవసరాలను పరిశీలించి ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తుదారు అర్హుడా కాదా, స్థలం ఉందా లేదా, అని తదితర వివరాలను క్షేత్రస్థాయిలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మండలపరిషత్ అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాలుగు బృందాలుగా ఏర్పడి, 39 గ్రామపంచాయతీలలో సోమవారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభించారు. నాలుగు టీములుగా ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఎంపిఒ దయాకర్, పంచాయతీరాజ్ ఎఇ రాజ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఈ నలుగురు అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో నాలుగు బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాలు, ఆవాస గ్రామాలలో, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల గృహాలను క్షేత్రస్థాయిగా పరిశీలించి అర్హులను గుర్తిస్తున్నారు. నిజమైన అర్హత గల వారిని గుర్తించి జిల్లా అధికారులకు సర్వే బృందాలు సేకరించిన సమాచారం పంపించ నునట్టు ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## మన్ననలు పొందుతున్న నెక్కొండ పౌరులు వాట్సాప్ గ్రూప్

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో దుబ్బ నాగరాజు క్రియేట్ చేసిన నెక్కొండ పౌరులు గ్రూపులో సుమారుగా వెయ్యి మంది సభ్యులు మండలంలోని అన్ని గ్రామాల వారు ఉన్నారు. అయితే ఇటీవల పట్టణానికి చెందిన నిరుపేద వడ్డూరి జంపయ్య మృతి చెందడంతో కనీసం దహన సంస్కారాలు కూడా చేయడానికి డబ్బులు లేని స్థితిలో ఆ కుటుంబం ఉండడంతో దుబ్బ నాగరాజు చెలించి వడ్డూరి జంపయ్య కుటుంబ పరిస్థితిని వివరిస్తూ గ్రూపులో ఎవరైనా ఆర్థిక సాయం చేస్తే చేయొచ్చు అంటూ తన అకౌంట్‌కు డబ్బులు పంపించండి స్క్రీన్షాట్ చేసి పంపిస్తే గ్రూపులో ప్రచురిస్తానని తెలుపడంతో 27, 120 ఇప్పటివరకు గ్రూపు సభ్యులు వారి వారి ఆర్థిక స్తోమతను బట్టి సహాయాన్ని అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని సోమవారం అందుబాటులో ఉన్న గ్రూపు సభ్యులు రావాలని కోరడం జరిగింది. దుబ్బ నాగరాజు సింగం ప్రశాంత్ ఇరువురు వడ్డూరి జంపయ్య కుమారుడికి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం నగదును అందించారు. దీంతో నెక్కొండ పౌరులు గ్రూపును, గ్రూపు అడ్మిన్ దుబ్బ నాగరాజును, పలు వర్గాల ప్రజలు అభినందించారు.



# కుల వివక్షత చూపుతున్న అధికారిపై చర్యలకు డిమాండ్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** గిరిజన ఉద్యోగుల పట్ల కుల వివక్షత చూపుతున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మణికొండ రఘునందన్ రావు సెంట్రల్ ఇడి, ఎసిబిలతో దాడులు నిర్వహించి వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని, మణికొండ రఘునందన్‌రావు అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి అతనిని సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నర్సంపేటలో లంబాడి హక్కుల పోరాట సమితి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖలో ప్రిన్సిపల్ సెక్రెటరీగా పనిచేస్తున్న మణికొండ రఘునందన్ రావు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, డబ్బు దాహం అతని పేరులోనే ఉందన్నారు.



రఘునందన్ రావు అగ్ర కులానికి చెందిన వ్యక్తి అయినందున గిరిజన, లంబాడి ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతున్నాడు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తన కులం రావు కావడంతో గత పది సంవత్సరాలు దాదాపుగా 10 శాఖలను ఒక్కరే చూసేవారని, దీంతో కోట్లలో డబ్బులు సంపాదించాడన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మారినా కూడా వ్యవసాయ శాఖలో కావచ్చు, ప్రభుత్వం పైన కూడా తన మార్కు చూపించుకుంటున్నాడు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా తప్పుదోవపట్టిస్తూ ప్రమోషన్ల పేరుతో కోట్లు సంపాదిస్తున్నాడు.

ఇతని అవినీతి, అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టి అతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ మరియు ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, జిల్లా నాయకులు లాల్ సింగ్ నాయక్, చక్రవర్తి నాయక్, జైల్ సింగ్ నాయక్ తదితరులుపాల్గొన్నారు




## కార్మిక వర్గాన్ని కట్టుబానిసను చేసేందుకే నాలుగు లేబర్ కోడ్‌లు

**ప్రజాపక్షం/నర్సంపేట :** కార్మిక వర్గాన్ని కట్టు బానిసను చేసేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి సర్కార్ 44 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకోచ్చేందుకు చూస్తుందని, తక్షణమే వాటిని రద్దుచేయాలని టియుసిఐ జిల్లా అడ్డూరి రాజు డిమాండ్ చేశారు. కార్మికవర్గం 139వ మే డేను ఘనంగా జరపుకోవాలని కోరుతూ సోమవారం నర్సంపేటలో మేడే గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 139వ మేడే కార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు గుండపల్లిరాజేందర్, నర్సంపేట్ డివిజన్ కమిటీ సభ్యుడు ఎం.అజయ్, విజేందర్, బాదావత్ రవి, బానోత్ జవహర్లాల్, నర్సంపేట డివిజన్ కమిటీ నాయకుడు బాదావత్ రవీందర్, ఎండి కలీల్, దారాలింగన్న పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలి

తాటిపాముల వెంకట్రాములు

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి తక్షణమే కగార్ ఆపరేషన్ నిలిపివేసి, మావోయిస్టులతో చర్చలు జరపాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి 2026 మార్చిలోపు నక్సలిజాన్ని నిర్మూలిస్తామని ప్రకటించి, కగార్ ఆపరేషన్ పేరుతో మారణహోమానికి తలపడడం అత్యంత దుర్మార్గమన్నారు. తెలంగాణ, చత్తీస్‌గడ్, మహారాష్ట్ర సరిహద్దులలోని కర్రెగుట్టల ప్రాంతంలో కేంద్ర పారా మిలిటరీ దళాలు వేలాదిగా మోహరించి, నక్సలైట్లను పిట్టల్లాగా కాల్చిచంపడం అమానుషమన్నారు. చర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నా కేంద్రం స్పందించకపోవడం గర్హనీయమన్నారు. ఇటీవల కాలంలో వందలాది మందిని ఎన్‌కౌంటర్లలో కాల్చి చంపారని, ఈ నరమేధం ఇంకెంతకాలం కొనసాగుతుందని ప్రశ్నించారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలన్నారు.



## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుందని వరంగల్ ఎనుమాముల మార్కెట్‌ను బంద్ చేయాలని మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌కు సమ్మె నోటీసును సోమవారం అందించారు. ఈసందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ఎఐసిసిటియు జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఎఐసిటియు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్‌లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎంతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్‌గా తీసుకొచ్చి వాటి అమలు కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం కొనసాగిస్తుంది, కోడ్స్ అమలు జరిగితే కార్మిక హక్కులకు భంగం కలుగుతూ కార్మిక సంఘాలు పోరాటాలు చేసే హక్కులను నిర్వీర్యం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నందున కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు పిలుపుమేరకు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను వరంగల్ జిల్లాలో జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా నాయకులు యాకయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మహబూబ్ పాషా, ఎఐసిసిటియు జిల్లా నాయకులు కంది రవి, ఎఐటియుసి నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# అధ్యాపకులకు భారతీయ ప్రమాణాలపై అవగాహన



బీఐఎస్ సీనియర్ డైరెక్టర్ కేవీ రావు, డైరెక్టర్, హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్‌లు ప్రారంభించారు.

**ప్రజాపక్షం/కాజీపేట :** వరంగల్ ఎన్ఐటీ అధ్యాపకులకు భారతీయ ప్రమాణాల బ్యూరో (బీఐఎస్) అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు భారతీయ ప్రమాణాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు, తరగతుల్లో ప్రమాణాలను భాగం చేసేందుకు ఇటీవలె బీఐఎస్, ఎన్ఐటీ వరంగల్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ చేస్తున్న కార్యక్రమాలు, ప్రమాణాల రూపకల్పన, నాణ్యత పరీక్షా విధానాలు, విద్యార్థులకు బీఐఎస్ అందిస్తున్న ప్రోత్సాహకాలు, పరిశోధక కార్యక్రమాలు తదితర అంశాలపై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సోమవారం ఎన్ఐటీ వేధికగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ విద్యాధర్ సుభూది, ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుజాత, జాయింట్ డైరెక్టర్లు రాకేశ్ తన్నీరు, రాజేష్ చౌదరి, డిప్యూటీ డైరెక్టర్లు కెవిన్, అజిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ.. బీఐఎస్‌తో పరస్పర ఒప్పందం భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ఐటీలో బీఐఎస్ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటు, ప్రామాణీకరణ, పరిశోధనల్లో భాగస్వామ్యం, స్టాండర్డ్స్‌క్లబ్స్ తదితర విషయాల్లో కలిసి ముందుకు సాగాలని కోరారు. బీఐఎస్ సీనియర్ డైరెక్టర్, నోడల్ అధికారి కేవీ రావు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరి జీవితంలో భారతీయ ప్రమాణాలు భాగమని, దేశాభివృద్ధిలో ప్రమాణాలే కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ రెండు సంస్థల మధ్య ఒప్పందంతో ఒనగూరే ప్రయోజనాల గురించి వివరించారు. బీఐఎస్ అధికారులు వివిధ అంశాలపై టెక్నికల్ ప్రజంటేషన్లు అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ వల్లే తెలంగాణ ఆకాంక్ష నెరవేరింది

తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ అనడంపై నిరసన



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఆకాంక్ష నెరవేరిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజతోత్సవంలో కెసిఆర్ తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ అనడంపై నిరసన తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభీషేకం చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ సోనియా గాంధే తెలంగాణ ఇచ్చిందని మీరే అసెంబ్లీలో అనేకసార్లు చెప్పింది మరిచిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కోసం ఈ అంశాన్ని మాట్లాడకపోతే మంచిదన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విలన్ అనే మాటలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపెల్లి అయిలయ్య, నాయకులు చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు, రవి, ఊసకోయిల ప్రకాష్, అశోక్ ముఖర్జీ, లక్ష్మారెడ్డి, మాడుగుల గోపి, శంకర్, గజ్జెల రమేష్, జక్కుల అనిల్, పోగుల శ్రీకాంత్, మహిళ కాంగ్రెస్ నాయకులు,పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా రామస్వామి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలో జరిగిన మండల సదస్సులో మండలంలో ఉన్న అన్ని గ్రామాల మత్యకారులతో 11మంది కార్యవర్గ సభ్యులు, 11 మంది కమిటీ సభ్యులతో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ తెలిపారు. మండల అధ్యక్షులుగా నా యిని రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా కాట కృష్ణ, ఉపాధ్యక్షులుగా అన్నెపు రమేష్, నీల నర్సయ్య, శాగ యాదగిరి, సహాయ కార్యదర్శులుగా యాతం శ్రీను, గోరంతల సతీష్, సిం గారపు రాజు, కోశాధికారిగా చెన్నూరి పాపయ్యతోపాటు 11 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

# బిఆర్ఎస్ నాయకులు పానుగంటి ప్రవీణ్ ఆత్మహత్య



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బిఆర్ఎస్ జనగామ పట్టణ నాయకులు పానుగంటి ప్రవీణ్ సోమవారం అర్ధరాత్రి తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబీకులు లేని సమయంలో ఆత్మహత్య చేసుకోగా ఇం టి తలుపులు తీసి ఉండడంతో అనుమానం వ్యక్తం చేసిన కుటుంబీకులు విచారణ జరిపి న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లి వచ్చిన తరువాత అర్ధరాత్రి ఈ సంఘటన జరిగింది. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం జనగామ పట్టణంలోని స్వీపర్ కాలనీకి చెందిన పా నుగంటి ప్రవీణ్ తన భార్య పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి ఈ నెల 25న హైదరాబాద్‌లో బంధువుల వివాహ వేడుకలు వెళ్లారు. 27న రజతోత్సవ సభ ఒక్కడే 26న జనగామకు చేరుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు. 27న ఉదయం 13వ వార్డులోని బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజి తోత్సవ సభకు వెళ్లారు. రాత్రి 11 గంటలకు జనగామకు చేరుకున్న ప్రవీణ్ మరి కొందరు మిత్రులతో కలిసి తన ఇంటి వద్దనే కాసేపు ముచ్చటించుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాత్రి 11.30 గంటల సమయంలో ఇంట్లోకి వెళ్లిన ప్రవీణ్ ఉదయం 9 గంటల వరకు బయటకు రాలేదు. తన భార్య హైదరాబాద్ నుండి ఫోన్ చేసినా లిఫ్ట్ కాకపోవడంతో పక్కనే తమ బంధువుకు తెలపడంతో వారి వెళ్లి చూడడంతో అప్పటకే శవమై ప్యాన్‌కు వేలాడుతున్న ప్రవీణ్‌ను కనిపించాడు. అనంతరం పోలీసులు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. అయితే ప్రవీణ్ తన పోన్ కిటికిలో ఉరివేసుకునే సంఘటనను చిత్రీకరించే విధంగా ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. ప్రవీణ్ భార్య, కుటుంబీకులు వచ్చిన తరువాత శవాన్ని కిందకు దించి పోస్టుమార్టం నిమిత్తంగా జనగామ ఏరియా హాస్పటల్‌కు తరలించి పోస్ట్‌మార్టం అనంతరం ఇంటికి తీసుకొచ్చారు. సిఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐ రాజేష్‌కుమార్, చెన్నకేషవులు పంచనామా నిర్వహించారు. పోన్‌తో పాటు మరికొన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రవీణ్ భార్య ఫిర్యాదు మేరకు విచారణ నిర్వయిస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

# భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతి చట్టంపై రైతులకు రెవెన్యూ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్‌రావు, తహాశిల్దార్ అండాలు, ఎంపీడీవో లక్ష్మి నారాయణ, ఏవో దివ్య, ఏఈఏ పరుశరాం నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

# కలెక్టర్ దంపతుల చేతుల మీదుగా సీమంతం, అన్న ప్రసన్నం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లాలో పోషన్ పక్షం కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ దంపతులు చేతుల మీదుగా సోమవారం పోషన పక్షన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన్న, గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగుల శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోషణ పక్షం ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 8వ తేదీన ప్రారంభమైన పోషణ పక్షం కార్యక్రమం 22వ తేదీ వరకు దిగ్విజయంగా జరిగిందన్నారు. స్వయం పరిశుభ్రత, రక్తహీనత, చిన్నారుల్లో పోషకాహార లోపాలను అధిగమించేందుకు గ్రామ స్థాయిలో విస్తృతంగా అంగన్‌వాడీ నిర్వాహకులు అవగాహన కల్పించారన్నారు. కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకున్న గర్భిణిలకు కలెక్టర్ దంపతులు రిజ్వాన్ బాష షేక్, సయ్యద్ అమ్రీన్ చేతుల మీదుగా సామూహిక సీమంతం, 6 మాసాలు నిండన పిల్లలకు గ్రాడ్యుయేషన్ నిర్వయించారు. 9 మంది గర్భినీలకు ఆర్థిక ప్రోత్సాహం కింద ఒకొక్కరికి 50వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎంహెచ్ఓ మల్లికార్జున్, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిని చౌడేశ్వరి, సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు విఆర్ఎస్ తప్పదు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో విఆర్ఎస్ తప్పదని టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రజతోత్సవ సభ కేవలం కాంగ్రెస్‌న్ తిట్టడం కోసమే పెట్టినట్లుగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను విమర్శిస్తున్న కేసీఆర్ ఆయన తీసుకొచ్చిన మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు వంటివి ఎంతో సాహసోపేతమైన నిర్ణయాలన్నారు. ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీలను సైతం ఒకొక్కటిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పని కేసీఆర్ ఎందుకు చేయలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రం అప్పుడు ఊభిలో కూరుకుపోయిందని, పేదల చేతుల్లో భూములు లేకుండా పోయాయని, కుటుంబ పాలనతో అవినీతి పెరిగిందన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ కాంగ్రెస్‌పై మండిపడడానికి అర్ధం లేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వలనే వచ్చిందని, ఇది నిండు సభలోనే కేసీఆర్ చెప్పాడన్నారు. సోనియాగాంధీ కాళ్లకు దండం పెట్టి, కుటుంబీకులతో కలిసి పోటోలు దిగిన విషయం మరిచిపోయావా అంటు మండిపడ్డారు. తెలంగాణలో బిఆర్ఎస్ పనైపోయిందని, ఆ పార్టీకి విఆర్ఎస్ తప్పదన్నారు.

# మసీదు హౌస్‌బుజుర్గు కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలోని మస్జిద్ ఆబీదా యూసుఫ్ కమిటీని ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఖతుమే నబువత్ అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ ఆయూబ్ ఖాస్మీ సమ క్షంలో హౌజుబుజుర్గు గ్రామ ముస్లిం సోదరులందరు మస్జీద్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా షేక్ ఇమామ్(మాజీ సర్పంచ్) ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ వలి (రిపోర్టర్ )ఉపాధ్యక్షులుగా సయ్యద్ కరీం, కోశాధికారిగా షేక్ కమాల్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మౌలానా ఆయూబ్ మాట్లాడుతూ మస్జిద్ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేస్తునే, ముస్లిం సోదరులందర్ని కలుపుకొని జమాత్, ఇతర ముస్లిం కార్యక్రమాలను నూతన ఉత్సాహంతో నిర్వహించాలని సూచించారు. మత పెద్దలు మౌలానా ఎండి ఏజాజ్, గులామ్ రసూల్‌ఖాస్మి, ఎండి రియజోద్దీన్, మత గురువు ఎండీ రఫీక్ ,గ్రామ ముస్లిం సోదరులుషేక్ మౌలాన, షేక్‌మదార్, షేక్ సలీం పాషా,ఎస్డి కరీం,ఎస్డీ సలీం ,సైదోలి ఎండి వలి, నోమన్,మౌల పాల్గొన్నారు.

# మేడేను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మే 1నాడు నిర్వహించతలపెట్టిన మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బంటు పాండు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన పార్టి మండల కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. మే1న మండలంలోని అన్ని గ్రామాలలో మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజులలో కమ్యూనిస్టు పార్టీ సీపీఐని అన్ని గ్రామాలలో పార్టీ జెండా ఎగరవేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు సుద్దాల యాదగిరి, ఉమ్మెంతల వెంకట్‌రెడ్డి, ఐలయ్య, రాంపెల్లి శాంతయ్య, పొన్నబోయిన బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన ఝాన్సిరెడ్డి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని పడమటి తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా సేవలందించిన సుధాకర్ నాయక్ అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. దీంతో కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్‌రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

### వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధ ర లభిస్తుందని వ్యవసాయ సాహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ఇస్తుందని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిఇఓ కుమ్మరి రాజబాపు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపిపి చైర్మెన్ వామన్ రావు, సంఘం సభ్యులు ఎండి ఇబ్రహీం ఖాన్,చీర్ల తిరుపతి రెడ్డి,రైతులు తిరుపతి రావు,జాడి రాజేందర్,చీలం గట్టయ్య,రెబ్బ ప్రదీప్, బాలయ్య,రైతులు పాల్గొన్నారు.

## పునాదులు వేసుకోవాలి

(మొదటి తరువాయి)

కంప్లైట్ బాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆకాశమే హద్దుగా ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మించబడుతుందని స్వామి వివేకానంద చెప్పారని గుర్తు చేశారు. విద్యార్థులకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఇష్ట,ఇష్టాలు పిల్లల మీద రుద్దవద్దని సూచించారు. గతంలో చాలా పేదరికం నుంచి మాలవత్ పూర్ణ లిఖిత్ జరీన్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా కలక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఈ కళాశాలల్లో ఐఐటి జేఈఈ లకు శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నమన్నారు. విద్యార్థులకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. అంతకు ముందు హత్నూర మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈకార్యకర మంలో జిల్లా ఎస్పీ పరితోష్ ,మెదక్ జిల్లా గ్రంథాలయ చెర్మెన్, సుహాసినిరెడ్డి, అదనపు కలెక్టర్ మాదురి , ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్, పర్వీన్, షేక్, కళాశాల ప్రిన్సిపల్ మదుసూదన్, కళాశాల అధ్యాపకులు ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో నడవాలి : ఎస్పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** యువత సన్మార్గంలో నడవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాలు గడ్చిరోలి, బీజాపూర్ మరియు ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని క్రీడాకారులకు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను పలిమేల మండల కేంద్రంలో సోమవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి ఎస్పీ వాలీబాల్ ఆడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయన్నారు. సరిహద్దు ప్రజలు, యువతతో మమేకమవ్వడమే ప్రజా భరోసా టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. పలిమేల మండలంలో త్వరలోనే మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. యువత మావోయిస్ట్ ల మాయ మాటలు నమ్మవద్దని, సంఘవిద్రోహులకు దూరంగా ఉండాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బెట్టింగ్లకు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్గొంటే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ఈ టోర్నీలో మహారాష్ట్ర గడ్చిరోలి, చత్తిస్గఢ్ బీజాపూర్, ములుగు, భూపాలపల్లికి చెందిన మొత్తం 105 టీంలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహదేవ్పూర్, కాటారం సిఐ లు, రామచందర్ రావు, నాగార్జున రావు, పలిమేల ఎస్ఐ రమేష్, ఎస్సైలు పవన్, తమాషా రెడ్డి, మహేందర్ నరేష్, శ్రీనివాస్, వాలీబాల్ క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమ వారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 34 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో కాలిపోతున్న డంపింగ్ యార్డ్



**ప్రజాపక్షం/నెక్కొండ:** గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రవేశపెట్టిన డంపింగ్ యార్డ్ నిర్మాణం, దాదాపుగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఊరి చివర ప్రభుత్వ స్థలాలలో నిర్మించారు. గ్రామాల్లోని తడి చెత్త పొడి చెత్త సేకరించి ఆయా డంపింగ్ యార్డులలో వేయాలని ప్రభుత్వ ఆదేశాలు దీనికోసం ప్రతి గ్రామ పంచాయతీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులతో ఇష్టం లేకున్నా ట్రాక్టర్లు, ట్రక్కులు, కొనుగోలు చేపించారు. దీనిపై మాకు ఎలాంటి వాహనాలు అవసరం లేదంటూ నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీల సర్పంచులు మండల సభలో పలుమార్లు ముత్తుకున్న బలవంతంగా అంటగట్టారు . వాటిలో ఈ తడి చెత్త, పొడి చెత్త, వేసుకొని వెళ్లి డంపింగ్ యార్డ్లలో డంప్ చేసి రావాలి ఇది వారి దినచర్య, ఎట్టి పరిస్థితుల్లో పొడి చెత్తను గ్రామాల్లో తగల బెట్టకూడదనే ఆదేశాలతో సిబ్బంది గ్రామాల్లోని పొడి తడి మొత్తం చెత్తను డంపింగ్ యార్డ్ లో డంప్ చేస్తున్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామ డంపింగ్ యార్డ్ చంద్రుగొండ వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉంది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు డంపింగ్ యార్డ్ లో నిప్పు వేయడంతో విపరీతమైన మంట పోగా రావడంతో ఆదారి గుండా వెళ్లే చంద్రుగొండ, బంజరపల్లి, గొల్లపల్లి, గేటుపల్లి, తదితర గ్రామల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలా రోడ్డు వెంట డంపింగ్ యార్డ్ లు ఉండడంతో ఇలాంటి దుర్చర్యలకు అపరిచిత వ్యక్తులు పాల్పడుతున్నారు.

## పుష్కర పనుల పురోగతిపై సమీక్ష

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వ రంలో జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం దేవస్థానం కార్యాలయంలో మంగ ళవారం (నేడు) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కర పనుల పురోగతిపై అధికారులతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. మే 15నుండి26 వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయగా పుష్కరాలు సమీపిస్తుండటంతో ఆయా పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించి క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఆవర ణలో కక్షిదారుల అవసరాల దృష్ట్యా వేసవికాలం ముగిసే వరకు మంచినీరు అందించడం కోసం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి కాలం దృష్ట్యా కోర్టుకు వచ్చే కక్షిదారులకు త్రాగు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందిని భారసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాస్ చారి, జనరల్ సెక్రటరీ వీ.శ్రవణ్ రావు, ట్రెసరర్ మంగళపల్లి రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎన్.ప్రశాంత్, న్యాయవాదులు, కిరణ్, అశోక్ రెడ్డి, మోహినొద్దీన్ పాల్గొన్నారు.

## వేసవి సెలవులలో ఊరెళ్తున్నారా! జరభద్రం..!

### జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** వేసవి సెలవుల దృష్ట్యా స్కూల్స్ కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు తమ సొంత గ్రామాలకు కానీ ఇతర ప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇంట్లో బంగారు నగలు ,నగదు, ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమన్నారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి, ద్విచక్రవాహనాలు ,కారులను ఇ ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చయాలని రోడ్లపై నిలుపరాదు. ఊళ్లకు వెళ్లే వారు ఇంటి లోపల ,ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలి, విలువైన వస్తువుల సమాచారాన్ని వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరు బయట వాహనాలను హ్యాండిల్ లాక్ తోపాటు వీల్ లాక్, వేయాలన్నారు. ఇంటికి సెంట్రల్, లాకింగ్ సిస్టం సీసీ కెమెరాలు, ఏర్పాటు చేసుకోవడం మంచిదని తెలిపారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం మంచిదని సీసీ కెమెరాలను ఇంటర్నెట్కు అనుసందానం చేస్తే మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యేక్షంగా చూసుకునే వీలుంటుంది. ఇండ్లలో నుండి బయటకు వచ్చే ముందు గ్యాస్ లివర్, తప్పనిసరిగా ఆఫ్ చేయడ షార్ట్ సర్కుట్ కాకుండా జాగ్రత్తలు పాటించాలని ,ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలని తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి పోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ పోన్ లలో ఉంచుకోవాలని ,అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తులు కదిలికపై 100 డయల్ కు గాని సంబంధిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలని , సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వెళ్లతున్నట్లైతే సమీప పోలీసు స్టేషన్ లలో మీ ఫోన్ ఇచ్చి వెళ్లాలని తద్వారా ఏలాంటి విపత్కర పరిస్థితులలో నైన గుర్తించడానికి వీలుగా ఉంటుందని , ప్రయాణాలలో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## పుష్కర పనుల పురోగతిపై నేడు జిల్లా కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం దేవస్థానం కార్యాలయంలో మంగళవారం (నేడు) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కర పనుల పురోగతిపై అధికారులతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. మే 15 నుండి 26 వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయగా పుష్కరాలు సమీపిస్తుండటంతో ఆయా పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించి క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

### - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి చిట్కుల్ ఇస్నాపూర్ గ్రామాల పరిధిలో తాగునీటి సరఫరా అంశంలో నెలకొన్న ఇబ్బందులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు మంచినీటిని అందించాలని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి,అధికారులను ఆదేశించారు. సోమవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ ఉన్నత అధికారులు , మున్సిపల్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ముత్తంగి ఇస్నాపూర్ గ్రామాల పరిధిలో చేపడుతున్న పనుల మూలంగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోవడం మూలంగా ప్రజలకు మంచినీటి సరఫరా అంశాలలో ఇబ్బందులు తలెత్తాయని అధికారులు ఎమ్మెల్యేజీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వేసవి కాలం కావడంతో ప్రజలు మంచినీటి అంశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సరఫరా ను ప్రారంభించాలని ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో నూతన మంచినీటి ట్యాంకుల నిర్మాణా కలు ప్రణాలికలు సిద్ధం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ స్థానిక అధికారులు ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కోరారు. రామేశ్వరం బండ గ్రామ పరిదిలో ని వీకర్ సెక్షన్ ,ఇంద్రపురి కాలనీలలో జనాభాకు అనుగుణంగా మంచినీరు. రావడం లేదని వెంటనే సరఫరాలను పెంచాలని ఆదేశించారు. దీంతో పాటు ఇంద్రేశం సత్య సాయి వాటర్ పంప్ హౌస్ సమీపంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ కమీషనర్ సంగారెడ్డి, మిషన్ భగీరథ ఎస్ఐ రఘువీర్, ఈఈ విజయలక్ష్మి, డిఈలు సుచరిత ,శ్రీనివాస్ ,మున్సిపల్ ఏఈ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం పై హర్షం...

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:**ఎన్ని ఆటంకాలు ఎదురైనా బిఆర్ఎస్ రజతోత్సవ సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేశారని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల సాయిరాం నాయకులు గుండు భూపేష్ అన్నారు.సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కారపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యకర్తల ఉత్సాహం,హరీష్ రావు మార్గదర్శకాలతో బహిరంగ సభలో కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారని తెలిపారు.16 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయి ఉన్నారని చెప్పడానికి సభకు వచ్చిన జనమే నిదర్శనమని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సభకు తరలివచ్చిన కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రానున్న రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వడం తథ్యమని అన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్య ప్రచారాలు మానుకొని హామీల అమలుపై దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ సమావేశంలో కౌన్సిలర్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిస్టులు ఇక ఫార్మసీ ఆఫీసర్స్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఫార్మాసిస్టుల హోదాను ప్రభుత్వం ఫార్మాసీ అధికారులుగా మార్పీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంపై తెలంగాణ రాష్ట్ర ఫార్మాసోసైటి ఉపాధ్యక్షుడు పాల సందీప్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. పబ్లిక్ హెల్త్ వైద్య విధాన పరిషత్ చరిత్రలో ఫార్మాసిస్టు గ్రేడ్ 1 ఉద్యోగులను ఫార్మాసీ అఫీసర్గా, ఫార్మాసీ సూపర్వైజర్లను ఛీఫ్ ఫార్మాసీ ఆఫీసర్గా మార్చిందన్నారు. ఫార్మాసిస్టులను ఫార్మా ఆఫీసర్లుగా మార్చటంపై సిఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, హెల్త్ సెక్రటరీ, హెల్త్ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్కు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన టిజిపిఎ అధ్యక్షుడు బత్తిని సుదర్శన్, రాష్ట్ర యూనియన్ నాయకులకు, జిల్లా యూనియన్నాయకులకు , ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫార్మాసిస్టు లందరికి అభినందనలు తెలిపారు.

## రామచంద్రం కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/హుస్నాబాద్:**బిఅర్ఎస్పార్టీ సీనియర్ నేత మాజీ,జెడ్పిటిసి న్యాయవాది కన్నోజు రామచంద్రం మరణంఆపార్టీకి తీరని లోటని బిఅర్ఎస్పార్టీ నేతలు మాజీ మున్సిపల్ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య, అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్రెడ్డిలు సోమవారం వారి కుటుంబ సభ్యు లను కరీంనగర్లో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రం ఒకవైపు తన న్యాయవాద వృత్తిని చే స్తూ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోశిస్తూ బిఅర్ ఎస్ పార్టీలో మంచి నాయకునిగా ఎదిగిన వ్యక్తని అన్నారు. అప్పటి టిఅర్ ఎస్ పార్టీ నుండి మొదటి జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యునిగా పార్టీ పోటి చేసి గెలుపొందారు. వృత్తి రీత్యా కరీంనగర్లో స్థిరనివాసం ఉంటున్నారు. అటు పార్టీలోను ఇటు న్యాయవాద వృత్తిలోను ఎంతో మంది పేదలకు తన వంతు సహకారం అందించారని అన్నారు. వారి కుటుంబ సభ్యులను కలిసిన వారిలో గాల్రెడ్డి , అరవింద్గౌడు, ఉన్నారు.

## పద్మశాలి సమాజం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/కొండపాక:**కొండపాక మండల పరిధిలోని దుద్దెడ మార్కండేయ పద్మశాలి సమాజం నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం కులసమాజం భవనంలో నిర్వహించారు.ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో సర్వ సభ్యులు కుల సమాజ అధ్యక్షులుగా బొజ్జ నరేందర్ ఉపాధ్యక్షులుగా పంతం వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా వైద్యుల రామచంద్రం, సహాయ కార్యదర్శిగా గోనె రమేష్లతో పాటు కార్యవర్గ సభ్యులుగా వైద్యుల లక్ష్మీ నారాయణ, బొజ్జ జగదీశ్వర్, కూచన్ రాములు, సలహాదారులుగా బింగి భాస్కర్, బొజ్జ తిరుపతి, పులగం సత్యనారాయణ, తాళ్ళ రాజేంద్రప్రసాద్లను సర్వసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బొజ్జ నరేందర్ మాట్లాడుతూ తమకు సర్వసభ్యులు తమకు కట్టబెట్టిన పదవికి అందరి సహకారంతో న్యాయం చేస్తూ కుల సమాజ అభివృద్ధికి, పలు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతపరిచి సేవలందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుద్దెడ మార్కండేయ పద్మశాలి సమాజం సర్వ సభ్యులు పాల్గొన్నారు.

## అమరులకు ఘన నివాళి




**ప్రజాపక్షం/గూడూరు;**ఎంసిపిఐయు పార్టీ నాయకత్వంలో పనిచేసి ప్రజా ఉద్యమాలలోపాల్గొని వివిధ కారణాల చేత అమరులైన వారిని స్మరించుకుంటూ వారికి ఈనెల 24 నుండి 30 వరకు జరిగే అమరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సిపిఐ న్యూపార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 24 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంసిపిఐ పార్టీ నాయకత్వంలో పనిచేస్తూ ప్రజా ఉద్యమాలలో పాల్గొని వివిధ కారణల చేత అమరులైన వారిని స్మరించుకుంటూ అమరవీరులు అమరజీవుల వారోత్సవాలు జరపాలని రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా సోమవారం గూడూరు మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటంలో పాల్గొని అమరులైనటువంటి గూడూరు మండలానికి చెందిన అమరజీవులు కామ్రేడ్ పెసరి సంజీవ (గూడూరు) కామేడ్ జోగా చంద్రయ్య శెట్టి జోగ రంగమ్మ (మట్టెవాడ) జల్లి వెంకన్న (మచ్చర్ల) ఎస్కే యాకుబ్ జాని (పోనుగోడు) కిషన్నాయక్(గుండెగ) తదితరులు ఈమండలంలో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తున్న క్రమంలో అనారోగ్యం వలన మరణించడం జరిగిందని వారి మృతి ప్రజా ఉద్యామాలకు తీరని లోటని అమరవీరులు అమరజీవులు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదబూనాలపై పోరాటలు చేసి సమసమాజ స్దాపన కోసం పాటుపడాలని అప్పుడే అమరవీరుల అమరజీవుల ఆశయాలను నెరవేర్చిప వాళ్లమవుతామరని పార్టీ కార్యకర్తలకు సానుభూతి సరులకు విజ్ఞప్తి చేశారు.పార్టీ సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ మండల కార్యదర్శి బంధాల వీరస్వామి నాయకులు కటకం బుచ్చిరామయ్య దారావత్ రమేష్ బండారి సత్యం కిషన్ తదితరులు పాల్గోన్నారు.

## రేవంత్ ప్రభుత్వంలో వికలాంగులకు మొండి చేయి

### జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి



**ప్రజాపక్షం/గూడూరు;** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మావిలాంగులకు ఎలాంటి మేలు జరగలేదని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్రా తిరుపతి అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్య పురం గ్రామంలో వికలాంగులు వృద్దులు సమావేశం గ్రామ అధ్యక్షుడు కార్యదర్శి బోద్దుల బిక్షపతి బోల్లం లక్ష్మ ణ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈసమావేశానికి మానుకోట జిల్లా వికలాంగు హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాకు ఎలాంటి న్యాయం జరగలేదు కాబట్టి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను చూసి ఓట్లు వేసి అధికారం ఇవ్వడం జరిగింది. రేవంత్రెడ్డిని సీఎం చేయడం జరిగింది. ఆ ప్రభుత్వంపై ఎంతో ఆశతో ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో వివిద ప్రభుత్వ శాఖల్లో చేయూత పింఛన్ల కోసం వృద్ధులు వికలాంగులు వితంతువులు వివిధ రకాల పింఛన్ల దార్లు దరఖాస్తులు చేసుకున్న నేటికి మంజూరు కాలేదని ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు సిఎం రేవంత్రెడ్డి నమ్మకంతో తెలంగాణ ప్రజలు పింఛనుదారులు ఎదురుచూస్తున్నారని అన్నారు.కాబట్టి ఎన్నికల్లో చేప్పిన విధంగా పెంచి నూతన పింఛన్లు సైట్ ఓపెన్ చేసి పింఛన్లు మంజూరు చేసి వారికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఇబ్రహీం ఈర కటయ్య బోడ బాల్య బానోత్ లలిత తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం....



**ప్రజాపక్షం/జగదేవ్పూర్:** మండలంలోని చాట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 2010 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధర్యంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకోని ఒకరిని ఒకరు ఆప్యాయత పలకిరించుకున్నారు. విద్యార్థి దశలో తాము ఆడిపాడిన మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. వివిధ రకాలుగా స్థిరపడిన వారంతా గ్రామంలోని పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాల అవరణలో పండుగ వాతావరణం చోటు చేసుకుంది. అలాగే తమకు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గవ్వ వంశీధర్రెడ్డి



**ప్రజాపక్షం/కొహెడ:**సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రానికి చెందిన పెన్నింటి తిరుపతిరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులు గడ్డం ఆదిరెడ్డి, శ్రీనివాస్రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డిలను సోమవారం వారి నివాసంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కొహెడ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బబ్బురు శ్రీనివాస్, వేల్పుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ సైదాబీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమెపార్థివదేహానికి గూడూరు మాజీ ఎంపిపి రమేష్ నాయక్ నివాళులు అర్పించి ఆమె దహన సంస్కారానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు కన్నబోయిన వెంకన్న హుస్సేన్ మాజీ వార్డుసభ్యుడు హెచ్ శివ టాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెంకన్న ఉపెందర్ దోమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.
మాజీ జెడ్పిటిసి మరణం పార్టీకి తీరని లోటు.

## ఘనంగా నల్ల పోచమ్మఆలయ మొదటి వార్షికోత్సవం



**ప్రజాపక్షం/ హత్నూర :** హత్నూర మండల పరిధిలోని కాసాల 12 వార్డులో నల్ల పోచమ్మ, తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. మాణిక్ పంతులు ఆద్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి అమ్మవారికి అభిషేకం అనంతరం పుణ్య దంపతులచే హోమం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ నల్ల పోచమ్మ, తల్లి ఆలయ మొదటి వార్షికో సందర్భంగా నల్ల పోచమ్మ, తల్లి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఆలంకరణ చేసి ఘనంగానిర్వహించారు. మద్యాహ్నా ం అన్నదాన, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాగుల గుట్ట శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయణ, గౌడ్ ,ఆశిరెడ్డి, కిష్టారెడ్డి, బక్కరవి, నాయికోటి ప్రభాకర్, లక్ష్మి కాంత్ రెడ్డి, సందీప్ రెడ్డి, (సన్నీ) పార్థవ రెడ్డి, మల్లయ్య, నరసింహారెడ్డి, కొండ గౌడ్, రాజ మల్లయ్య, భుజంగ రెడ్డి అనంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులుపాల్గొన్నారు.

## రాజశేఖర్‌రెడ్డికి లయన్స్ అంతర్జాతీయ అవార్డు..



ప్రజాపక్షం/రామాయంపేట:గత 35 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ రామాయంపేట చార్టర్ సభ్యుడిగా సేవలందించడంతో పాటు రక్త, అవయవదానాలపై విశేష కృషి చేసిన రామాయంపేట పట్టణానికి చెందిన లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి లయన్స్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లీడర్‌షిప్ అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన 8లైన్స్ జిల్లాల నుండి వచ్చిన లయన్స్ ప్రతినిధుల సమక్షంలో అవార్డును అందుకున్నట్లు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. స్వయంగా ఆపదలో ఉన్న వారికి రక్తదానంతో పాటు, అవయవదానాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బాబురావు, సునీల్‌కుమార్,హనుమన్లు రాజిరెడ్డిలు అవార్డు గ్రహీతను సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో లయన్స్ నాయకులు బీవి బన్సల్, జి.ఆర్ సూర్యరాజ్, సి.ప్రకాశరావు, గంప రమేష్, ఎం. నాగరాజు, ఆసపల్లి శ్రీధర్, వెంపటి మదు, కే.సూర్యనారాయణ, ఇవి రమణరావు, ఫణిదర్‌రావు, కరుణాకర్, జనార్దన్‌రెడ్డి, ప్రఫుల్‌కుమార్, రమణారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాకుల జాతర ఆదాయం రూ.2.88లక్షలు



ప్రజాపక్షం/మరిపెడ:మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ దేవాలయం మాకుల వేంకటేశ్వరుడి ఆలయం ప్రతి ఏటా స్వామివారి బ్రహ్మోత్సవాలను చైత్రశుద్ధ ఏకాదశి మొదలుకుని బహుళ త్రయోదశి వరకూ ఆయల నిర్వాహకులు అత్యం వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు ఈనెల 26న ముగిసినట్లు ఆలయ ఈఓ వేణుగోపాలరావు తెలిపారు. బ్రహ్మోత్సవాల అనంతరం సోమవారం జాతర 30రోజులకు సంబంధించిన హుండీ లెక్కింపు చేశారు. మార్చి 28 రెండి ఏప్రిల్ 28వరకూ భక్తుల కానుకల ద్వారా వచ్చిన హుండీ ఆదాయం రూ.2,88,593 లు వచ్చినట్లు ఆలయ ఇఒతెలిపారు.

## మే10న శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలు

ప్రజాపక్షం/మహబూబాబాద్‌ప్రతినిధి:వచ్చే నెల మే 10,11న ఐవిఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సాంస్కృతి సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఏలూరులో జరిగే శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల గోడపత్రిక సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి , జిల్లా చైల్డ్ కమిటీ సభ్యులు పరికిపండ్ల అశోక్ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళవేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మహబూబాబాద్ శ్రీశ్రీ కళావేదిక గుర్రపు సత్యనారాయణ పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో... రైతులకు మెరుగైన రెవెన్యూ సేవలు

### కలెక్టర్ మనూ చౌదరి

ప్రజాపక్షం/గజ్వేల్:భూభారతి చట్టంతో రైతులకు మెరుగైన రెవెన్యూ సేవలు ఉండగా, పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులకు భూ భారతితో పరిష్కారం లభిస్తుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. సోమవారం గజ్వేల్ ఐఓసిలోని సమావేశ మందిరంలో గజ్వేల్ మండల రైతులు, ప్రజాప్రతినిధులతో భూ భారతి చట్టంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తోకలిసిభూ భారతి చట్టం లోని వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చైతన్యం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతర వర్గాలతో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 14 ఏప్రిల్ 2025 తేదీన భూ భారతి చట్టం అమలులోకి తెచ్చినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూధార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని చెప్పారు.మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్,ఆర్డీవో,మండలప్రత్యేక అధికారిణితదితరులుపాల్గొన్నారు.

## వైద్య విద్యకు మంచి భవిష్యత్తు

ప్రజాపక్షం/గజ్వేల్:సమాజంలో అత్యంత ఆదరణ కలిగిన వైద్య విద్యకు మంచి భవిష్యత్తు ఉండగా, ప్రపంచంలో మరణం లేనిది విద్యా, వైద్యం మాత్రమేనని కేఎన్‌ఆర్ యుహెచ్ఎస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా లక్ష్మక్క పల్లి ఆర్వీఎం మెడికల్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ యాకయ్య అధ్యక్షతన జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో గ్రామీణ పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా రోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చక్కటి సేవలందిస్తే సమాజంలో గౌరవం గుర్తింపు దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్వీఎం ట్రస్టు నయా పైసా ఆశించకుండా ప్రజా వైద్యశాలగా గుర్తింపు తెచ్చుకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు ప్రశంసించారు. అయితే వైద్య విద్య గ్రాడ్యుయేషన్ తో ముగియదని స్పష్టం చేస్తూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ పరిశోధన, ఉత్తమ పద్ధతి, పురోగతితో జ్ఞానం, నైపుణ్యత సాధించవచ్చని అన్నారు. నిరంతరం వినూత్న విధానాలు, వ్యూహాలను అన్వేషిస్తూ సవాళ్లను అధిగమించడంపై దృష్టి పెట్టాలని, తద్వారా చక్కటి ఫలితాన్ని సాధిస్తారని తెలిపారు.అయితే తమ పిల్లలు డాక్టర్లు కావాలో ...? మంచి డాక్టర్లుగా గుర్తింపు పొందాలో...? తల్లిదండ్రులు ఎంచుకోవాలని కోరారు. సమాజ భవిష్యత్తును నిర్దేశిస్తున్న వైద్య విద్యతో ఆరోగ్యకర వాతావరణ నెలకుంటుందని వివరించారు. ఆర్వీఎం మేనేజింగ్ డైరెక్టర్, మాజీ ఎంపిపి డాక్టర్ ,సిఇఒ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

### అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:మే 4న జరిగే యూజీ నీట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 4న నిర్వహించే నీట్ పరీక్షలకు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు సమన్వయంతో మకలిసి పని చేయాలని అన్నారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,బాలికల ఉన్నత పాఠశాల 2 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద మౌళిక సదుపాయాలను,పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేయాలని సూచించారు.ఏమైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నెం .08457230000ను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్,కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్,సిద్దిపేట ఆర్డీవో సదానందం,డిఈవో శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,విద్యుత్ శాఖ ఎస్ఈ,మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం



ప్రజాపక్షం/తొర్రూరు : బీఆర్ఎస్ రజతోత్సవ సభతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వచ్చిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి రజతోత్సవ సభ విజయవంతం కావడాన్ని హర్షిస్తూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనను రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. లక్షలాదిగా తరలివచ్చిన జనాన్ని చూసి అధికార పార్టీ నాయకుల కండ్లు బైర్లు కమ్మాయన్నారు. సభను విఫలం చేయాలని కాంగ్రెస్ నాయకులు కుట్రలు పన్నినా ప్రజలు లక్షలాదిగా తరలివచ్చారని చెప్పారు. సభకు వెళ్తే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని కొంతమంది కాంగ్రెస్ నాయకులు ప్రజలను బెదిరించారని, అయినా ప్రజలకు భయపడకుండా రజతోత్సవ సభకు తరలివచ్చారని అన్నారు. సభకు బస్సులు వెళ్లకుండా అధికారులను అడ్డంపెట్టుకొని నాయకులు కుట్రలు పన్నారని అన్నారు. రజతోత్సవ సభలో ఉమ్మడి జిల్లా నుంచి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మాత్రమే మాట్లాడే అవకాశం వచ్చిందని, దాన్ని బట్టి చూస్తే దయాకర్‌రావు ప్రాముఖ్యత ఏంటో ప్రజలకు తెలిసిందన్నారు. రజతోత్సవ సభకు ఊహించని దానికంటే తొర్రూరు మండలం నుంచి తరలించామని, సమిష్టి కృషితోనే సభ విజయవంతమైందన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వచ్చిందని చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

ప్రజాపక్షం/నిజాంపేట:నిజాంపేట మండల పరిధిలోని నస్కల్, చల్మెడ గ్రామాలలో సోమవారం రోజున వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది. రైతులతో మాట్లాడుతూ, రైతులకు ధాన్యం లో తేమ శాతం 17 లోపు ఉండేవిధంగా ఆరబెట్టలని తాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. నస్కల్ సెంటర్ లో లేబర్ ను రేపటి లోపు తెప్పించి కొనుగోలు ప్రారంభం చేయాలని సెంటర్ ఇంచార్జి కు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఎఇఒ శ్రీలత, సెంటర్ ఇంచార్జిలు రాజు, కరుణాకర్ సింగిరమైన బాలయ్య రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో... ఒకరికి తీవ్ర గాయాలు

### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ప్రజాపక్షం/గజ్వేల్:బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లివస్తుండగా, ఒకరు తీవ్ర గాయాలకు గురై కాలు విరిగిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. వర్గల్ మండలం తునికి మక్తా గ్రామానికి చెందిన చాకలి కనకయ్య (36) చాలా కాలంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నాడు. అయితే ఆదివారం వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తోటి మిత్రులతో కలిసి బస్సులో వెళ్లి వస్తుండగా, హుస్నాబాద్ వద్ద త్రాగునీటి కోసం క్రిందికి దిగాడు. ఈ క్రమంలో వేగంగా వస్తున్న గుర్తు తెలియని కారు ఆయనను ఢీకొట్టింది. దీంతో కనకయ్య తీవ్ర గాయాలకు గురై కాలు విరిగి పోయింది. అక్కడే ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వర్గల్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సంతోష్ వెంకటేష్ ఈ విషయాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు.

## ఏడుపాయల హుండీ ఆదాయం రూ.46.8 లక్షలు



ప్రజాపక్షం/పాపన్నపేట:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయ హుండీ ఆదాయం 46.08.354 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఇఒ చంద్రశేఖర్, అసిస్టెంట్ కమిషనర్ సులోచన తెలిపారు. సోమవారం ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ లో అధికారుల పర్యవేక్షణలో కరీంనగర్ చెందిన అన్నమయ్య సేవాసమితి సభ్యులు హుండీ లెక్కించారు. 58 రోజులకు గాను 46 లక్షల ఎనిమిది వేల 354 రూపాయలు ఆదాయం సమకూరింది. ఆలయ సి బ్బంది శ్రీనివాస్, మధుసూదన్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం



ప్రజాపక్షం/రామాయంపేట:ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్‌సి కాలనీలో సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట సిఇఒపుట్టి నర్సింలుతో పాటు డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.